www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

## అర్జీ తీసుకున్న ప్రతి సమస్య పరిష్కరిస్తాం: మంత్రి పయ్యావుల



**ఉరవకొండ,జూలై21.అక్షర టైమ్స్:–** అనంతపురం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వరుసగా రెండో రోజు మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. భూ, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను మంత్రి స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని, ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్‌లు ఉపయోగపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వనతి గృహ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**వసతి గృహ విద్యార్థులకు ట్రంక్ బాక్సులు, బెడ్‌షీట్లు, ఇతర సామగ్రి పంపిణీ**

**విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం**

**విద్యార్థుల భవిష్యత్ ఆరోగ్య రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత**

**రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంతో డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రారంభం : మంత్రి సత్యకుమార్ యాదవ్**





**ధర్మవరం,జూలై21.అక్షర టైమ్స్:–** ధర్మవరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో మంగళవారం నిర్వహించిన వసతి గృహ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు ట్రంక్ బాక్సులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బెడ్‌షీట్లు, కార్పెట్లు, టిఫిన్ టవల్స్, స్వెటర్లు, నైట్ డ్రెస్సులు తదితర అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (RBSK) ఎంతో కీలకమైందని తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు, అభివృద్ధి సమస్యలు వంటి 46 రకాల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రతి విద్యార్థికి డిజిటల్ హెల్త్ రికార్డు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఆరోగ్య వివరాలను కాగితాల రూపంలో భద్రపరచాల్సిన అవసరం లేకుండా, మొబైల్ ఫోన్‌లోనే జీవితాంతం అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ హెల్త్ రికార్డు నిర్వహించబడుతుందని చెప్పారు. విద్యార్థి పాఠశాల దశ నుంచి ఉన్నత విద్య, ఉద్యోగం, భవిష్యత్ జీవితంలో కూడా ఆరోగ్య వివరాలు సులభంగా అందుబాటులో ఉండటం వల్ల మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, వసతి సదుపాయాల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# త్వరలోనే రూ.17.5కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన**

**డంపింగ్ యార్డ్ లో చెత్త ప్రాసెసింగ్ పనుల పరిశీలన**

**పనుల ఆలస్యంపై కాంట్రాక్టర్లపై ఆగ్రహం, నోటీసులు జారీ**

**మరోసారి ఇలాగే ఉంటే కాంట్రాక్టులు రద్దు చేసి బ్లాక్ లీస్ట్ లో పెడుతాం**

**ఈ చెత్తంతా వైసీపీ పాపమేనన్న ఛైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం,జూలై21.అక్షర టైమ్స్:–** అనంతపురం డంపింగ్ యార్డ్ లో 17.5కోట్ల రూపాయలతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్టు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజు వారు అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. చెత్త ప్రాసెసింగ్ ఎలా జరుగుతోందన్నది ఆరాతీశారు. ఇప్పటి వరకు ఎంత మేర చెత్త క్లియర్ చేశారు. వేస్ట్ ఎక్కడ వేస్తున్నారు.. ఎప్పటి లోగా మొత్తం పూర్తి చేస్తారన్న వివరాలను కాంట్రాక్టర్లతో పాటు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 2లోగా మొత్తం చెత్తను క్లియర్ చేయాలని మరోసారి నిర్లక్ష్యం కనిపిస్తే కాంట్రాక్టులను రద్దు చేయడమే కాకుండా బ్లాక్ లీస్టులో పెడుతామని హెచ్చరించారు. ఈసందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న పేరుకపోయిన చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చాక క్లియర్ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా అనంతపురం డంపింగ్ యార్డులో గత ప్రభుత్వం 3.78లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే.. ఇప్పటి వరకు 2.41లక్షల టన్నుల చెత్తను తొలగించామన్నారు. పనుల కొంత వరకు ఆలస్యమైన మాట వాస్తవేమన్నారు. అయితే ఇక నుంచి ప్రతి వారం టార్గెట్లు ఇచ్చి పని చేయిస్తామన్నారు. మూడు నెలల్లోగా మొత్తం చెత్తను క్లియర్ చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాలను కూడా తీసుకొచ్చారన్నారు. ప్రతి రోజు 4వేల టన్నుల చెత్తను క్లియర్ చేసేలా పనులు జరుగుతున్నాయన్నారు. మరోవైపు డంపింగ్ యార్డుకు కొత్తగా వస్తున్న చెత్తను క్లియర్ చేసేందుకు ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను రూ.17.5కోట్లతో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేస్తామన్నారు. ప్రతి రోజు 170మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు చెత్తపై పన్నులు వేస్తూ లక్షల టన్నుల చెత్తను పెట్టిపోయారన్నారు. గత ప్రభుత్వంలో 85లక్షల టన్నుల చెత్త ఉంటే ఇప్పటికే 70లక్షల చెత్తను క్లియర్ చేశారన్నారు. గత ప్రభుత్వంలో 3.40లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని అప్పటి ఎమ్మెల్యే కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని విమర్శలు చేశారు. వచ్చే అక్టోబర్–2 నాటికి అనంతపురం డింపింగ్ యార్డ్ లోచెత్త లేకుండా చేస్తామన్నారు. ఆగష్టు–15 నాటికి ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు స్థలాన్ని సిద్ధం చేస్తామన్నారు. అక్టోబర్–2 నుంచి ఆ ప్లాంట్ పనులు ప్రారంభించేలా పనులు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం ప్రజలు దాన్ని గుర్తించాలి

**నామాలలో సి.సి రోడ్లు ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**గ్రామంలో ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం**

**రెండేళ్లలో రూ.100 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో రోడ్లు వేశాం**

**నేడు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్న సునీత**





**అనంతపురం,జూలై21.అక్షర టైమ్స్:–** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు ఓట్లు వేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి నూతన రోడ్లను ప్రారంభించారు. మార్గమధ్యలో గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు కొన్ని విజ్ఞప్తులు చేశారు. అంగన్వాడీ పాఠశాలకు ఒక నూతన భవనం, గొల్లవాండ్లపల్లి గ్రామంలో రోడ్డు, ప్యాదిండిలో సచివాలయం కావాలని కోరారు. వీటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 100కోట్ల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో సిసి, బిటి రోడ్లు వేశామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో సుమారు 25 కోట్లతో రోడ్లు వేసినట్టు తెలిపారు. ప్యాదిండి పంచాయితీలో 1.50 కోట్లతో రోడ్లు వేశామన్నారు. నామాల గ్రామంలో 75 లక్షలతో సిసి రోడ్లు వేయడంతో పాటు గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు, సచివాలయాలు ఇతర వాటిని అడిగారని... త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రాధాన్యత వారీగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా అన్ని పనులు ఒకేసారి చేయలేకపోతున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో వాటన్నింటిని చక్కదిద్దుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం రోజు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పిల్లలకు తల్లికి వందనం అందేది కాదన్నారు. తక్కువ వేతనాలు ఉన్నవారికి ఇలాంటి పథకం అందకపోతే నష్టపోతారన్న ఉద్దేశంతో తాను కూడా అసెంబ్లీలో దీని గురించి మాట్లాడానన్నారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం అందుతుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, గత ఐదేళ్లలో జరిగిన వాటిని ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## అధికారుల కోసం ఎదురుచూడకుండా గుంతలు పూడ్చిన స్థానికులు

**రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని అధికారులకు స్థానికుల విజ్ఞప్తి**





**ముదిగుబ్బ,జూలై21.అక్షర టైమ్స్:–** మండల కేంద్రంలోని ఓ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి, ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన హేమ తేజ రెడ్డి, ఇందుకూరు బాషా డాక్టర్,శివ, రహీం, ఆవుల విజయ్ కుమార్ తదితరులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను స్వయంగా పూడ్చారు. గుంతల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించి, మట్టి, కంకరతో గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. అధికారులు స్పందించే వరకు వేచి చూడకుండా ప్రజల ఇబ్బందులను గుర్తించి తామే ముందుకు వచ్చి గుంతలను పూడ్చిన స్థానికుల సేవా దృక్పథాన్ని పలువురు అభినందించారు. రహదారిపై ఉన్న గుంతలను శాశ్వతంగా పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చదువే పిల్లలకు శాశ్వత ఆస్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**ముదిగుబ్బ,జులై21.అక్షర టైమ్స్:–** ముదిగుబ్బ మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువే జీవితంలో శాశ్వతమైన ఆస్తి అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యాసంస్థలు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్య ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొందడంతో పాటు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ఉపాధ్యాయులు ఎమ్మెల్యేతో కలిసి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మడకశిర ఐసిడిఎస్‌లో ఏసీబీ తనిఖీలు

**ఐసిడిఎస్ రికార్డులపై ఏసీబీ ఆరా**

**సరుకుల అవకతవకలపై విచారణ**



**మడకశిర, జూలై 21. అక్షర టైమ్స్:–** మడకశిర పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకున్న అధికారులు సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పీడీ ప్రమీలతో పాటు కార్యాలయ సిబ్బంది అధికారులకు అవసరమైన వివరాలను అందించారు.గతంలో ఐసిడిఎస్ ద్వారా ప్రభుత్వం అందించిన సరుకుల పంపిణీలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన అవకతవకలకు సంబంధించిన రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలించి విచారణ చేపట్టినట్లు తెలిసింది. సంబంధిత పత్రాలు, రిజిస్టర్లు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ పూర్తి వివరాలను సేకరించారు.గతంలో మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవోగా విధులు నిర్వర్తించిన విజయకుమారిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలోనే ఈ విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ అంశంపై ఏసీబీ అధికారులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. విచారణ కొనసాగుతున్నట్లు తెలిసింది.


# వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఉరవకొండ వాసి మృతి



**ఉరవకొండ,జూలై21.అక్షర టైమ్స్:-** ఉరవకొండ పట్టణానికి చెందిన రాము (36) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో రాము అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల సమాచారం మేరకు.. రాము అనంతపురం నగరం నుంచి ద్విచక్ర వాహనంపై ఉరవకొండకు వస్తుండగా ఉదిరిపికొండ సమీపంలో వాహనం అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఉన్న దిమ్మెను బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఉరవకొండకు చెందిన రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. రాము మృతితో ఉరవకొండ పట్టణంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

# జగన్ ని కలిసిన వైసీపీ నాయకులు

### పార్టీ బలోపేతంపై చర్చ



**బుక్కరాయసముద్రం,జులై21.అక్షర టైమ్స్:-** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని సింగనమల సమన్వయకర్త శైలజనాథ్ అధ్యక్షుడు మారుతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, క్షేత్ర స్థాయిలో సమస్యలు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై జగన్ నాయకులతో చర్చించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని జగన్ భరోసా ఇచ్చారు. కలిసిన నాయకులు జగన్ నాయకత్వంపై నమ్మకం వ్యక్తం చేసి, రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు.

# జగనేత వైయస్ జగన్ ను కలిసిన పామిడి నాయకులు



**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడిపట్టణ కన్వీనర్ నాగూరు.ఈశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ సిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా పామిడి పట్టణంతో పాటు స్థానిక పార్టీ పరిస్థితులు, కార్యకర్తల స్థితిగతులు చైతన్యం, ప్రజా సమస్యలు తదితర అంశాలపై జగన్మోహన్ రెడ్డి ఆరా తీసినట్లు నాగూరు ఈశ్వరరెడ్డి తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీ సిద్ధాంతాలను, అమర్ పరిచిన సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు నాగూరు ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూరి, బొట్టు రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి. తుల్లా బాయ్. ఎర్ర గౌస్. వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవలు యథావిధిగా కొనసాగుతాయి: సబ్ రిజిస్ట్రార్






**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** జి.ఓ.ఎం.ఎస్. నెం. 30,396 ద్వారా రిజిస్ట్రేషన్ శాఖను లేదా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరించడం లేదని, మంగళవారం పామిడి సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సమయపాలన సేవలు అందించేందుకు మాత్రమే రిజిస్ట్రేషన్ సేవాకేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అన్ని చట్టబద్ధత అధికారాలు పత్రాల పరిశీలన, పత్రాల నమోదు, రికార్డుల నిర్వహణ తదితర విధులు యథావిధిగా సబ్ రిజిస్ట్రార్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ ఆధీనంలోనే కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ డేటా లేదా ప్రజల ఆస్తుల వివరాలు ఏ ప్రైవేట్ సంస్థకు బదిలీ చేయబడవని, డేటాభద్రతపై వ్యక్తమవుతున్న ఆందోళనలు పూర్తిగా నిరాధారమైనవని వెల్లడించారు. డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ కార్యక్రమం నేపథ్యంలో కూడా జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిజిస్ట్రేషన్ సేవలను నిరంతరంగా అందిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ప్రజలు అసత్య ప్రచారాలు, అపోహలను నమ్మకుండా అవసరమైన వివరాల కోసం సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సంప్రదించాలని, తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ సేవలను యథావిధిగా పొందవచ్చని పామిడి సబ్ రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు.

# 20వ వార్డు రహదారికి మోక్షం ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం

### ఏళ్ల తరబడి ప్రజలను వేధించిన సమస్యకు తెర..
### నిర్మాణ పనులకు శ్రీకారం
### ఎస్టీ హాస్టల్, ప్రభుత్వ పాఠశాల, ఫంక్షన్ హాల్‌కు వెళ్లే మార్గం ఆధునీకరణ..స్థానికుల్లో హర్షం





**కదిరి,జూలై21.అక్షర టైమ్స్:-** కదిరి పట్టణంలోని 20వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న రహదారి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం దొరకనుంది. వర్షాకాలంలో బురదమయంగా, వేసవిలో దుమ్ముతో నిండిపోయే ఈ రహదారిపై ప్రయాణం నిత్యకృత్యంగా మారిన ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, స్థానిక ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా ఎస్టీ బాలుర హాస్టల్, ప్రభుత్వ పాఠశాల, ఫంక్షన్ హాల్ వంటి కీలక ప్రజా అవసరాల కేంద్రాలు ఈ మార్గంలో ఉండటంతో ప్రతి రోజూ ఈ రహదారిపై భారీగా రద్దీ ఉంటుంది. అయితే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతుండగా, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అనేక ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినా సమస్య మాత్రం అలాగే కొనసాగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం కానట్లేనని భావించిన ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవ కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు.సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఈ రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. నాణ్యతకు పెద్దపీట వేస్తూ, దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత 20వ వార్డు రూపురేఖలు మారిపోతాయని, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "ఏళ్ల తరబడి మా సమస్యను ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు మా కష్టాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి జీవితాంతం రుణపడి ఉంటామని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రతి వార్డులో అభివృద్ధే లక్ష్యం: డైమండ్ ఇర్ఫాన్**

కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంలో కదిరి పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు వంటి ప్రాథమిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రతి వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామన్నారు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, ప్రజల అవసరాలే ప్రభుత్వానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. విమర్శల రాజకీయాలకు తావులేకుండా అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు సూచించే ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నామని, కదిరిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని డైమండ్ ఇర్ఫాన్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దంశెట్టి శివశంకర్, మోపురిశెట్టి చంద్రశేఖర్, నటేష్, మస్తాన్, రఘునాథ్ రెడ్డి, దంకన ఆచారి, నాగ, టోపీ రమణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

### ఎల్‌నినోపై రైతులకు కీలక సూచనలు
### ప్రకృతి వ్యవసాయంపై అవగాహన







**గుడిబండ,జూలై21.అక్షర టైమ్స్:-** గుడిబండ మండల పరిధిలోని బూదిపల్లి, పి. గొల్లహట్టి గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పంట బీమా ప్రాముఖ్యత, బిందు మరియు తుంపర సేద్య పరికరాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బూదిపల్లి గ్రామానికి చెందిన రైతులు తిప్పయ్య, గంగమ్మ, పెద్దిరన్న, శివకుమార్‌లకు చెందిన మొత్తం ఆరు ఎకరాల పొలాల్లో పంట నిర్వహణ ప్రదర్శనలు నిర్వహించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే మార్గాలను వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో భూమిలో తేమను నిల్వ ఉంచే విధానాలు, అంతర పంటల సాగు, విత్తన గుళికల తయారీ, వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు క్షేత్రస్థాయిలో చూపిస్తూ అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. నీటి వినియోగాన్ని పొదుపుగా చేసుకోవడం, అంతర పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా ఖరీఫ్--2026 సీజన్‌లో ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని అధికారులు సూచించారు. వాతావరణ ఆధారిత పంట బీమా పథకంలో వేరుశనగ పంటకు ఎకరానికి రూ.640, పత్తి పంటకు ఎకరానికి రూ.1,900 చెల్లించాల్సి ఉంటుందని, ఈ పథకానికి జూలై 24 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద కంది పంటకు రూ.102, ఆముదానికి రూ.100, మొక్కజొన్నకు రూ.165, రాగికి రూ.100 చొప్పున ఎకరానికి బీమా ప్రీమియం చెల్లించాలని, ఈ పంటలకు జూలై 31 వరకు అవకాశం ఉందని వివరించారు.వరి సాగు చేస్తున్న రైతులు ఆగస్టు 15వ తేదీ వరకు బీమా ప్రీమియం చెల్లించవచ్చని, రైతు సంతకం ఉన్న దరఖాస్తుతోనే బీమా నమోదు పూర్తి అవుతుందని చెప్పారు.జూలై 20 నుంచి 25వ తేదీ వరకు బిందు సేద్యం, తుంపర సేద్య పరికరాల వారోత్సవాలు నిర్వహిస్తున్నందున మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వ రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రమేష్, మండల ఇన్‌చార్జి రఘు, రైతు సేవా కేంద్రం అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు రైతులతో నేరుగా మాట్లాడి వారి సందేహాలకు సమాధానాలు ఇస్తూ, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సూచిస్తున్న వ్యవసాయ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు గంగప్ప యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా





**బుక్కరాయసముద్రం,జులై21.అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలం నీలా రెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగప్ప యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణించిన రోజే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి ఫోన్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించారు. అప్పుడు అందుబాటులో లేకపోవడంతో నేరుగా కలవలేకపోయానని, ఈరోజు స్వయంగా ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగప్ప మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి. ఈ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మెల్యే బండారు శ్రావణి తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు పర్వతనేని శ్రీధర్ బాబు ఓబుళపతి కొర్రపాడు ఎంపీటీసీ ఆదినారాయణ పాల్గొని గంగప్ప యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.


# పామిడిలో కేజీబీవీ హాస్టల్ భవనం ప్రారంభం





**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని 1.కోటి 60లక్షల వ్యయంతో నిర్మించబడిన కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల హాస్టల్ భవనాన్ని మంగళవారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, మరియు అతని తనయుడు గుత్తి,పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా దీనిని నిర్మించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలకు ఆటస్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలో డిగ్రీ కళాశాల ఎంతో అవసరమని దీని ప్రతిపాదన చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉందని, ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పడితే మూడు మండలాలకు చెందిన ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు ఎంతో అనుకూలిస్తుందని, డిగ్రీల చదువు కోసం జిల్లా కేంద్రానికి పోలేక ఆడపిల్లలు చదువులు మానేస్తున్నారని ప్రజలు,నాయకులు విన్నవించుకున్నారు. సాయి శక్తులా కృషిచేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాం, ఈశ్వర్, ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి, తహసిల్దార్ షర్మిల,ఎంపీడీవో ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు అస్వర్తనాయుడు, రంగనాయకులు, ఏపీవో ఆదినారాయణమ్మ, ఆర్ఐ గాయత్రి, తదితర అధికారులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామిడి బెస్తవీధిలో వైభవంగా వారాహి నవరాత్రులు



**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని బెస్తవీధిలో వెలిసిన శ్రీగంగమ్మతల్లి హిందూ పురాణాల ప్రకారం లలితా త్రిపురసుందరి సైన్యానికి సర్వసైన్యాధ్యక్షురాలు. లివారాహి నవరాత్రుల సందర్భంగా సప్తమాతృకలలో ఐదవ శక్తి అయిన వారాహీ మాత రూపంలో భక్తాదులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మహా మంగళ హారతి ఇచ్చి పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తురాల్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రభాకర్ చౌదరిని కలిశారు



**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు భోగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పిఆర్ కె బాబు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపార సమస్యలు, వ్యాపార వర్గాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. అలాగే పామిడి పట్టణ అభివృద్ధి, వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే అంశాలపై కూడా ఆయనతో అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ప్రభాకర్ చౌదరి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి, వి ఆర్ కే బాబు,ప్రకాష్,రంజిత్ కుమార్, హరి, శ్రీనివాసులు, జనసేన వేణు, సందీప్,ప్రశాంత్, రఘు ప్రకాష్, రంజిత్ కుమార్, శశి కుమారు,శ్రీధర్ రమేష్ ప్రకాష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 396 రద్దు చేయాలి..!

**ఉరవకొండలో 2వ రోజు డాక్యుమెంట్ రైటర్ల నిరవధిక పెన్‌డౌన్ సమ్మె**

**ప్రైవేటీకరణతో వేల కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన**

**ఉరవకొండ,జూలై21.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండ పట్టణంలో డాక్యుమెంట్ రైటర్లు, లేఖరి సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు చేపట్టిన నిరవధిక పెన్‌డౌన్ సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. స్థానిక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మండల వ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం జీవో నెం.396 ద్వారా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ఏర్పాటు చేయాలని నిర్ణయించడం వల్ల దశాబ్దాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు, లేఖరి సహాయకుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులుగా మారడంతో పాటు వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో 396ను రద్దు చేసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటే, ఇప్పటికే ఈ రంగంలో అనుభవం ఉన్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లకే ఆ కేంద్రాల్లో అవకాశం కల్పించి వారి జీవనోపాధిని కాపాడాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 20 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక పెన్‌డౌన్ సమ్మె కొనసాగుతుందని, ఈ కాలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణమని, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ డాక్యుమెంట్ రైటర్స్, స్టాంప్ వెండర్స్ సంఘానికి చెందిన ఏ.సి. ఎర్రిస్వామి, ఎన్. చంద్రమౌళి, ఎం. జాఫర్, కె. బాలచంద్ర, టి. వెంకటేశులు, టి. శ్రీనివాసులు, ఎస్. అల్లాబకాష్, డి. అఖిల్, పి. అశోక్, ఎన్. సుల్తాన్, ఏ.సి. పవన్‌కుమార్, ఎన్. వీరభద్రస్వామి, ఎం. బాబా ఫక్రుద్దీన్, పి. మహబూబ్ బాషా, ఎం. వసీం, సుదర్శన్, ఎన్. వెంకటేశులు, కె. ప్రశాంత్, కె. ప్రవీణ్, ఎస్. రాజీవ్, డి. రాజా, వి. గంగరాజు, టి. వంశీ, టి. వరుణ్, బళ్లారి గౌస్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.




# 12 ఏళ్ల సేవకు రూ.15 వేలే ప్రతిఫలమా.?

## 5 నెలలుగా జీతాలు లేక విలవిల...
## ఉరవకొండలో ఎంపీఈవోల నిరసన..
## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్

**ఉరవకొండ,జూలై21.అక్షర టైమ్స్:-** రైతులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవసాయ పథకాలను చేరవేస్తూ, పంటల నమోదు నుంచి విత్తనాల పంపిణీ వరకు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎంపీఈవోలు) తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఉరవకొండలో ఆందోళన చేపట్టారు. అనంతపురం జిల్లా ఉరవకొండ డివిజనల్ వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఎంపీఈవోలు, గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, కాంట్రాక్టులను పునరుద్ధరించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డివిజనల్ వ్యవసాయ అధికారి సత్యనారాయణకు అందజేశారు. ఈ నిరసనకు సీపీఐ నాయకులు సంఘీభావం ప్రకటిస్తూ పాల్గొన్నారు.ఎంపీఈవోలు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 2014లో అప్పటి ప్రభుత్వం తమను వ్యవసాయ శాఖలో నియమించిందని, అప్పటి నుంచి రైతులకు క్షేత్రస్థాయిలో నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ తమ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని పేర్కొన్నారు. ప్రారంభంలో రూ.8 వేల వేతనంతో ఉద్యోగంలో చేరగా, అనంతరం రూ.12 వేల వేతనానికి రూ.3 వేల ప్రోత్సాహకం కలిపి మొత్తం రూ.15 వేలు చెల్లిస్తున్నారని, గత 12 సంవత్సరాలుగా అదే వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న ధరలు, కుటుంబ అవసరాలు, పిల్లల విద్యా ఖర్చులు, వైద్య వ్యయాల నేపథ్యంలో ఈ వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వారు ప్రస్తుతం వ్యవసాయ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు పంటల నమోదు, ఈ-క్రాప్ వివరాల నమోదు, విత్తనాలు, ఎరువుల పంపిణీ, ప్రభుత్వ వ్యవసాయ పథకాల అమలు, రైతులకు సాంకేతిక సలహాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటల వివరాల సేకరణ, సచివాలయ పరిధిలో వ్యవసాయ సంబంధిత సేవలు, అవసరమైనప్పుడు పెన్షన్ పంపిణీ వంటి అనేక బాధ్యతలను విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమానంగా నిర్వర్తిస్తున్నప్పటికీ తమకు మాత్రం సమాన వేతనం కల్పించడం లేదని వాపోయారు.

**'మా సేవలను గుర్తించాలి'**

కసాపురం ఎంపీఈవో మెర్సీ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా రైతులకు అండగా నిలుస్తూ నిరంతరం క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్నామని చెప్పారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమానంగా అన్ని పనులు చేస్తున్నప్పటికీ తమకు మాత్రం రూ.15 వేల వేతనమే ఇస్తున్నారని తెలిపారు. "సమాన పనికి సమాన వేతనం" అనే సూత్రాన్ని ప్రభుత్వం అమలు చేస్తామని చెబుతున్నప్పటికీ అది తమ విషయంలో అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.







**'పిల్లల ఫీజులు కూడా చెల్లించలేకపోతున్నాం'**

పాత కొత్తచెరువుకు చెందిన ఎంపీఈవో అబ్దుల్ కరీం మాట్లాడుతూ, గత ఐదు నెలలుగా జీతాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ అత్యంత కష్టంగా మారిందన్నారు. పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు ఉంటే, తమకు మాత్రం 12 సంవత్సరాలుగా అలాంటి సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. మహిళా ఎంపీఈవోలకు ప్రసూతి సెలవులు, పిల్లల సంరక్షణకు ప్రత్యేక సెలవులు కూడా లేవని చెప్పారు.

**ప్రభుత్వానికి ఎంపీఈవోల విజ్ఞప్తి**

బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్టులను ఆలస్యం చేయకుండా పునరుద్ధరించాలని, ఉద్యోగాలకు చట్టబద్ధత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రసూతి సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు వంటి సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని ఎంపీఈవోలు ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డివిజనల్ వ్యవసాయ అధికారి సత్యనారాయణ వినతిపత్రాన్ని స్వీకరించి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ కు చెందినటువంటి ఎంపీఈవోలు గంగన్న, మోహన్ నాయక్, రాజేష్, వేనమ్మ మెర్సీ, సుజాత, రామాంజినేయులు, సోమశేఖర్, రామకృష్ణ, శరణ్య , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


# నియోజకవర్గంలోని 10 మంది విభిన్న ప్రతిభావంతులకు రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ప్రతి విభిన్న ప్రతిభావంతుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రతి నియోజకవర్గంలో 10 మందికి.. రాష్ట్రవ్యాప్తంగా 1,750 మందికి ప్రత్యేక వాహనాలను అందించడం జరుగుతోంది**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం,జూలై21.అక్షర టైమ్స్:-**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారి జీవనోపాధి, స్వయం ఉపాధి, విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడేలా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 10 మంది విభిన్న ప్రతిభావంతులకు రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను మంత్రి సత్యకుమార్ యాదవ్ అందజేశారు.మంత్రి మాట్లాడుతూ..కాళ్ల వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులు స్వతంత్రంగా ప్రయాణించేందుకు, ఉద్యోగాలు, విద్య, స్వయం ఉపాధి అవకాశాలను సులభంగా పొందేందుకు ఈ ప్రత్యేకంగా రూపకల్పన చేసిన రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 10 వాహనాలు చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,750 రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు అందజేస్తోందని తెలిపారు. దాదాపు రూ.1,25,000 విలువ చేసే ఒక్కో ప్రత్యేక వాహనం లబ్ధిదారులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిందని చెప్పారు. ఈ వాహనాల ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడమే కాకుండా, సమాజంలో మరింత గౌరవప్రదమైన జీవితం గడిపే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ వాహనాలు లబ్ధిదారులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వారి దైనందిన జీవితంలో స్వయం సమర్థతను పెంచి సమాజంలో మరింత గౌరవప్రదంగా జీవించేందుకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకం నిజమైన అర్హులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గానికి ఎంపికైన 10 మంది లబ్ధిదారులు తమకు ఈ విలువైన వాహనాలను అందించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# బాకీ అడిగినందుకు వ్యక్తి హత్య: రామగిరి సీఐ మహమ్మద్ అలీ



**ధర్మవరం,జూలై21.అక్షర టైమ్స్:-**బాకీ అడిగినందుకు ఉత్తినే హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది.రామగిరి సీఐ మహమ్మద్ అలీ మాట్లాడుతూ ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని కనగానపల్లి గ్రామం బీసీ కాలనీలో ఉండు అంకె నాగేష్, అనే అతనికి అదే గ్రామానికి చెందిన అంకె మురళి అనే అతను డబ్బులు బాకీ ఉన్నాడు అని,. జూలై 20వ తేదీ సుమారు 7 గంటల ప్రాంతంలో సదరు బాకీ విషయమై అంకె నాగేష్ డబ్బులను అడుగగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినది అని తెలిపారు. అంతట జులై 21వ తేదీ మంగళవారం ఉదయము మృతుడైన అంకె నాగేష్ మరియు మృతుని అన్న కుమారుడు అంకె పురుషోత్తం కలసి ముద్దాయి ఇంటి ముందర నుండి వెళుతుండగా, ముద్దాయి వాళ్ళను చూసి, "ఏమిరా రాత్రి మమ్మల్నే బాకీ డబ్బులు అడుగుతారా?" అంటూ గొడవపెట్టుకోవడంతో ముద్దాయికి , మృతుడికి వాగ్వాదం జరగగా, అంతట అక్కడే ఉన్నటువంటి రాళ్లు ,ఇటుక రాళ్లతో మృతుడైన అంకె నాగేష్ ఎదపైన దాడి చేయగా అతని క్రింద పడి స్పృహ తప్పి పడిపోయాడని తెలిపారు. అంతటా అంకె పురుషోత్తంకు కూడా తల పైన రక్తగాయం కలగజేసినారు అని తెలిపారు. అంతట మృతిని బంధువులు వెంటనే కనగానపల్లి నుండి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా డ్యూటీ డాక్టర్ల చికిత్స చేసి అప్పటికే మరణించినట్లు ధృవీకరించినారు అని తెలిపారు. దీని పరంగా కనగానపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పైన కనబరిచిన హత్య కేవలం బాకీ విషయమై ఇద్దరి మధ్య గొడవలు మృతుడు అంకె నాగేష్ చనిపోవడం జరిగినది అని తెలిపారు.. పైన కనబరిచిన కేసు దర్యాప్తులో ఉన్నందున ఇంకా దర్యాప్తులో ఏమైనా విషయాలు తెలిసిన యెడల తెలపడం జరుగుతుందని తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ధర్మవరం కరాటే క్రీడాకారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన సన్మానం

**అంతర్జాతీయ స్థాయిలో ధర్మవరం ప్రతిష్ఠను చాటిన క్రీడాకారులకు అభినందనలు**

**ప్రతిభకు గుర్తింపు... క్రీడాకారులకు ప్రోత్సాహమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సత్యకుమార్ యాదవ్**

**సంకల్పం ఉంటే ప్రపంచ రికార్డులూ సాధ్యమే.. కరాటే విజేతలకు మంత్రి ప్రశంసలు**



**ధర్మవరం,జూలై21.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ధర్మవరం కరాటే క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ..ధర్మవరం యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని, అలాంటి విలువలను సమాజానికి అందిస్తున్న కరాటే శిక్షకులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, తమిళనాడు సో-క్యోకుషిన్ (రాశీ-ఖఎశీఎబంస్త్రఱఅ) సంస్థ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ధర్మవరంకు చెందిన క్రీడాకారులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం విశేషమని మంత్రి కొనియాడారు. నిర్వాహకులు అందించిన వివరాల ప్రకారం, 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్, తెలంగాణలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో అకాడమీకి చెందిన విద్యార్థులు పాల్గొని ఈ అరుదైన ఘనతను సాధించారు.

**ఈ విజయానికి మార్గదర్శకులైన మాస్టర్లు:**

సిరిపి వెంకటేష్ (D M M), ఎ. రామచంద్ర (H D P) సి. వేణు (పెనుకొండ), జ్యోతి (KTC కోచ్), వన్నూరు స్వామి (గుంతకల్).

వీరందరి శిక్షణ, ప్రోత్సాహంతో ధర్మవరంకు చెందిన విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారని మంత్రి ప్రశంసించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థుల్లో ఎన్.వేద శ్రీ, భరత్, చందన, పునీత్, వాయున్, లోకేష్, యశ్వంత్, వంశీ కృష్ణ, హేమంత్, విజయ్, ప్రణవి, లాస్య, నమ్రత సాయి, సలోని కుమారి, భావిత, ఇందు, సిరి, వంశిక, ఐశ్వర్య, లావిక్ తదితరులు ఉన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతి క్రీడాకారుడిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి ధర్మవరం పేరును ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు, శిక్షకులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేతుల మీదుగా సన్మానం పొందడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కరాటే శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఎల్-నినో నేపథ్యంలో తాగునీటి సమస్య ఎక్కడా రానివ్వద్దు

**గ్రామాల్లో పరిస్థితులపై ముందే అప్రమత్తంగా ఉండండి**

**అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**ఎల్-నినో, గ్రామాల్లో పరిస్థితుల పై ఎమ్మెల్యే సునీత సమీక్ష**

**తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలకు ఆదేశాలు**



**అనంతపురం,జూలై21.అక్షర టైమ్స్:-** ఎల్-నినో తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎల్-నినో ప్రభావం, గ్రామాల్లో పరిస్థితులపై ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తారు మండలాల ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు పాల్గొన్నారు. మూడు మండలాల్లో భూగర్భజలాలు ఏ విధంగా ఉన్నాయి.. వర్ష సూచనలపై శాస్త్రవేత్తలు ఏమంటున్నారన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నది ఆరా తీశారు. అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట, కక్కలపల్లి, అక్కంపల్లి, చియ్యేడు, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలలో త్రాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రాథమికంగా గురించారు. అలాగే ఆత్మకూరు మండలంలో పి.సిద్ధరాంపురం, ఆత్మకూరు గ్రామంలోని బీసీ కాలనీ, రాప్తాడు మండలంలోని గంగలకుంట, రాప్తాడు గ్రామాలలో తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిపారు. అయితే భవిష్యత్ లో వర్షాలు పూర్తిగా రాకపోతే.. ఏం చేయాలన్న దానిపై ముందే ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ సమస్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను, బోర్లలో మరింత లోతుగా పైపులు వేయడం, కొత్త బోర్లను వేయడం వంటి వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితులను తీసుకోవాలన్నారు. అవసరమైన మేర నిధులు కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోవైపు పార్టీ నాయకులు కూడా గ్రామాల్లో సమస్య ఉందంటే వెంటనే తన దృష్టికి లేదా అధికారులకు తెలియజేయాలన్నారు. సమస్య తీవ్రత పెరిగే వరకు ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పామిడి పట్టణంలో చోరీ





**పామిడి,జూలై21.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని మంజుటాకీస్ సమీపంలో నివాసం ఉంటున్న నరేంద్ర కుమార్ ఈ నెల 15న తన భార్యతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకుని మంగళవారం ఉదయం ఇంటి చేరుకున్న కుటుంబ సభ్యులు ఇంటి తాళాలు పగులగొట్టబడి తలుపులు తెరచి ఉండటం గమనించారు. వెంటనే ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తెరవబడి అందులోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి వివరాల మేరకు నగదు రూ.65వేలు, 5 తులాల బంగారం, ఒకటిన్నర కేజీ వెండి అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏసీ వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తోందా.. ఈ రెండు ట్రిక్స్ పాటిస్తే మీ డబ్బులు ఆదా.. ఆ పొరపాటు చేయకండి







ఎండల క్రమంలో ఇళ్లల్లో ఏసీల వినియోగం పెరిగిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ ఉండటంతో ఏసీలు ఆన్ చేసే ఉంచుతున్నారు. అయితే ఏసీలు ఎక్కువకాలం పనిచేయాలంటే అవుట్ డోర్ యూనిట్ ఎక్కడ ఉంచుకోవాలనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఎక్కడ పెడితే విద్యుత్ ఆదా అవుతుందో చూద్దాం. తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో జనాలు ఇళ్లల్లోనే ఉంటున్నారు. అవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడం లేదు. అయితే ఎండ ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇళ్లల్లో ఏసీలు ఎక్కువగా వాడుతున్నారు. సమ్మర్ క్రమంలో ఏసీల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. అయితే ఇంట్లో ఏసీని పెట్టుకున్నప్పుడు అవుట్ డోర్ యూనిట్ నీడలో ఉంచాలా..? లేదా ఎండలో ఉంచాలా? అనే డౌట్ చాలామందికి ఉంటుంది. ఎక్కడ ఉంచితే ఎక్కువ చల్లదనం వస్తుందనేది చూద్దాం. తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో జనాలు ఇళ్లల్లోనే ఉంటున్నారు. అవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడం లేదు. అయితే ఎండ ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇళ్లల్లో ఏసీలు ఎక్కువగా వాడుతున్నారు. సమ్మర్ క్రమంలో ఏసీల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. అయితే ఇంట్లో ఏసీని పెట్టుకున్నప్పుడు అవుట్ డోర్ యూనిట్ నీడలో ఉంచాలా..? లేదా ఎండలో ఉంచాలా? అనే డౌట్ చాలామందికి ఉంటుంది. ఎక్కడ ఉంచితే ఎక్కువ చల్లదనం వస్తుందనేది చూద్దాం.

1 / 5

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అవుట్ డోర్ యూనిట్‌ను ఎప్పుడూ నీడలోనే ఉంచాలి. అదే ఎండలో ఉంచడం వల్ల తక్కువ కూలింగ్ రావడమే కాకుండా విద్యుత్‌ను ఎక్కువగా వినియోగించుకుంటోంది. 10 నుంచి 15 శాతం వరకు ఎక్కువ కరెంట్‌ను ఉపయోగించడం వల్ల మీ కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. అందుకే నీడలోనే ఇన్‌స్టాల్ చేయించుకోండి.

2 / 5

ఇక అవుట్ డోర్ యూనిట్ అనేది గదిలోని వేడిని గ్రహించి బయటకు పంపుతుంది. మీరు నీడలో ఉంచడం వల్ల కండెన్సర్ కాయిల్స్ చల్లగా ఉంటాయి. కంప్రెసర్‌పై ఒత్తిడి తగ్గి విద్యుత్‌ను ఆదా చేస్తోంది. అంతేకాకుండా గదిని త్వరగా చల్లగా చేస్తుంది. అదే ఎండలో ఉంటే గదిలోని వేడిని తొలగించడానికి ఎక్కువ సమయం తీసుకోవడం వల్ల మీకు కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక అవుట్ డోర్ యూనిట్ అనేది గదిలోని వేడిని గ్రహించి బయటకు పంపుతుంది. మీరు నీడలో ఉంచడం వల్ల కండెన్సర్ కాయిల్స్ చల్లగా ఉంటాయి. కంప్రెసర్‌పై ఒత్తిడి తగ్గి విద్యుత్‌ను ఆదా చేస్తోంది.

3 / 5

ఇక ఎండలో ఉంచడం వల్ల కంప్రెసర్ సామర్థ్యం అనేది తగ్గిపోతుంది. దానిపై ఎండ పడటం వల్ల కంప్రెసర్ భాగాలు దెబ్బతింటాయి. దీని వల్ల అవుట్ డోర్ యూనిట్ జీవితకాలం అనేది తగ్గిపోతుంది. కంప్రెసర్ అనేది అత్యంత ముఖ్యమైన భాగం. అదే నీడలో ఉంచడం వల్ల కంప్రెసర్ ఎక్కువకాలం పనిచేస్తుంది. నీడలో ఉంచడం వల్ల దాదాపు 3 నుంచి 5 సంవత్సరాలు ఎక్కువకాలం పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

4 / 5

ఇక అవుట్ డోర్ యూనిట్‌ను ఇరుకుగా ఉన్న ప్రదేశంలో పెట్టకూడదు. దాని చుట్టూ 1 నుంచి 2 అడుగుల స్థలం ఉంది. వెంటిలేషన్ ఉన్న ప్రదేశంలో పెట్టుకోవాలి. వెంటిలేషన్ లేకపోతే అది విడుదల చేసే గాలిని అదే పీల్చుకుంటుంది. దీని వల్ల కూలింగ్ సామర్థ్యం అనేది తగ్గుతుంది. అందుకే ఖాళీ ప్రదేశంలో బిగించుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇరుకు ప్రదేశాల్లో పెడితే నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇక అవుట్ డోర్ యూనిట్‌ను ఇరుకుగా ఉన్న ప్రదేశంలో పెట్టకూడదు. దాని చుట్టూ 1 నుంచి 2 అడుగుల స్థలం ఉంది. వెంటిలేషన్ ఉన్న ప్రదేశంలో పెట్టుకోవాలి. వెంటిలేషన్ లేకపోతే అది విడుదల చేసే గాలిని అదే పీల్చుకుంటుంది. దీని వల్ల కూలింగ్ సామర్థ్యం అనేది తగ్గుతుంది. అందుకే ఖాళీ ప్రదేశంలో బిగించుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇరుకు ప్రదేశాల్లో పెడితే నష్టం జరుగుతుందని అంటున్నారు.

## లక్షలు విలువైన మీ బంగారానికి.. ఇది చుక్క తగిలితే చాలు.. మీ నగలు మైనంలా కరిగిపోతాయి!



బంగారం అంటే ఎంతో విలువైంది. ఎంతో దృఢమైంది. బంగారం అంటే భారతీయులకు అత్యంత ప్రీతిపాత్రమైన లోహం. కానీ ఎంతటి దృఢమైన బంగారానికైనా ఒకే ఒక్క పదార్థం అంటే భయం..ఒక చిన్న రసాయనం మీ విలువైన బంగారు ఆభరణాలను క్షణాల్లో నాశనం చేయగలదని తెలిస్తే మీరు షాక్ అవుతారు..లక్షలు ఖరీదైన బంగారాన్ని క్షణాల్లో నాశనం చేయగల శక్తి కలిగిన ఆ లోహం ఏది..? దాని నుంచి బంగారాన్ని ఎలా కాపాడుకోవాలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాలి. బంగారం సాధారణంగా నీరు, గాలి లేదా ఇతర ఆమ్లాలతో త్వరగా స్పందించదు. అందుకే అది వేల ఏళ్లయినా మెరుస్తూనే ఉంటుంది. బంగారం సాధారణంగా తుప్పు పట్టదు లేదా ఇతర రసాయనాలతో అంత త్వరగా స్పందించదు. కానీ, పాదరసంతో మాత్రం దీనికి శతృత్వం ఉంటుంది. పాదరసం బంగారంతో తగిలిన వెంటనే దానిని తనలో కలిపేసుకుంటుంది. పాదరసం (వీవతీఛబతీఎ) ద్రవ రూపంలో ఉండే ఒక వింత లోహం. ఇది బంగారంతో తగిలిన వెంటనే అమల్గమేషన్ అనే ప్రక్రియను ప్రారంభిస్తుంది. ఇది ఎంత వేగంగా జరుగుతుందంటే, సెకన్ల వ్యవధిలోనే బంగారం తన రూపాన్ని మార్చుకుంటుంది.

**ఏం జరుగుతుంది :** బంగారు ఆభరణాలపై పాదరసం పడగానే ఆ భాగం తెల్లగా మారిపోతుంది. చాలామంది ఇది వెండి అని లేదా రంగు పోయిందని భ్రమపడతారు. కానీ, నిజానికి అక్కడ బంగారం పాదరసంతో కలిసి ఒక కొత్త మిశ్రమంగా మారిపోయింది. పాదరసం బంగారం పరమాణువుల మధ్యలోకి చొచ్చుకుపోతుంది. దీనివల్ల ఆభరణం తన దృఢత్వాన్ని కోల్పోయి పిండిలాగా లేదా ముక్కలుగా విరిగిపోయే ప్రమాదం ఉంది.

**జాగ్రత్తలు:** ఇంట్లో పాత పాదరసం థర్మామీటర్లు పగిలితే, ఆ పాదరసాన్ని చేతులతో లేదా బంగారు ఉంగరాలు ఉన్న వేళ్లతో తాకకూడదు. కొన్ని రకాల చర్మ సౌందర్య క్రీముల్లో లేదా ల్యాబ్ రసాయనాల్లో పాదరసం ఉండే అవకాశం ఉంటుంది. వాటిని వాడేటప్పుడు ఆభరణాలను తీసి ఉంచడం మంచిది.

**మీ ఇంట్లో మనీ ప్లాంట్ ఉందా లక్ష్మీదేవి కటాక్షం కోసం ఈ పనిచేయండి**

ఒకవేళ మీ బంగారం తెల్లగా మారితే, దానిని ఇంట్లో శుభ్రం చేయడానికి ప్రయత్నించకండి. నిపుణులైన కంసాలి (+శీశ్రీంఎంఎఫ్ష్ట్ర) వద్దకు తీసుకెళ్తే, వారు ప్రత్యేకమైన ఉష్ణ ప్రక్రియ ద్వారా పాదరసాన్ని ఆవిరి చేసి, బంగారాన్ని తిరిగి యథాస్థితికి తీసుకువస్తారు. అయితే, ఈ ప్రక్రియలో కొంత బంగారం బరువు తగ్గే అవకాశం ఉంటుంది. బంగారం ఆభరణాలను ధరించేవారు పాదరసం విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఒక చిన్న అజాగ్రత్త మీ లక్షల విలువైన నగలను పనికిరాకుండా చేయగలదు.

# ధర్మవరం బీజేపీ అసెంబ్లీ సంస్థాగత సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

మంత్రి సమక్షంలో బీజేపీలో 150 మందికి పైగా చేరిక

ధర్మవరంలో కమలం జోరు.. సంస్థాగత సమావేశం అనంతరం బీజేపీలో భారీ చేరికలు

సిద్ధాంతం.. సేవ.. సంస్థాగత బలం.. ఇవే బీజేపీ విజయ రహస్యాలు

ప్రతి కార్యకర్త ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి

"మన్ కీ బాత్" స్ఫూర్తితో సమాజంలో మార్పు తీసుకురావాలి

'మన్ కీ బాత్' స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలి : మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం,జూలై21.అక్షర టైమ్స్:-** భారతీయ జనతా పార్టీని దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలబెట్టింది కార్యకర్తల త్యాగం, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధతేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ధర్మవరం అసెంబ్లీ సంస్థాగత సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజాసేవ, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మంత్రి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశసేవ, జాతీయత, అంత్యోదయ సిద్ధాంతాలపై నిర్మితమైన మహోన్నత సంస్థ అని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే బీజేపీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త అదే స్ఫూర్తితో ప్రజల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న "మన్ కీ బాత్" కార్యక్రమం దేశ ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని పెంపొందించిన వినూత్న కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, శాస్త్రవేత్తలు, సామాజిక సేవకులు సాధించిన విజయాలను దేశానికి పరిచయం చేస్తూ ప్రతి భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతున్న కార్యక్రమమిదని, ప్రధానమంత్రి తనను తాను "ప్రధాన సేవకుడు"గా భావిస్తూ దేశసేవకు అంకితమయ్యారని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం వెనుక కోట్లాది మంది కార్యకర్తల నిస్వార్థ సేవ, త్యాగం, క్రమశిక్షణ ఉన్నాయని మంత్రి తెలిపారు. భారతీయ జనసంఘ్ నుంచి ప్రారంభమైన సిద్ధాంత ప్రస్థానం నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మహా ఉద్యమంగా రూపుదిద్దుకుందని, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ వంటి మహనీయుల త్యాగాలు పార్టీకి బలమైన పునాదిగా నిలిచాయని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు, శక్తికేంద్రాలు, మండల కమిటీలు, మోర్చాలు సమర్థంగా పనిచేయాలని, పదవి అనేది గౌరవం మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే సంస్థాగతంగా పార్టీ మరింత బలపడుతుందని వివరించారు. మహిళా మోర్చా, యువ మోర్చా, కిసాన్ మోర్చా, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మోర్చాలతో పాటు అన్ని అనుబంధ విభాగాలను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని, సీనియర్ కార్యకర్తలను గౌరవిస్తూ వారి అనుభవాన్ని కొత్త తరానికి అందించాలని సూచించారు. సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు పెంపొందించి పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని మంత్రి సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను, ప్రజాసేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త "సరల్ పోర్టల్"లో నమోదు చేసుకుని పార్టీ కార్యక్రమాలను నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటూ కేంద్ర నాయకత్వం దృష్టికి పార్టీ కార్యకలాపాలు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం బీజేపీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ధర్మవరం పట్టణం 1వ వార్డు నుంచి వేటూరి చిన్న పోతులయ్య మరియు ఆయన మిత్రబృందం, అలాగే 39వ వార్డు నుంచి వేటూరి వేణుమాధవ్, వేటూరి హక్కులప్ప వారి ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి పైగా నాయకులు, యువకులు, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత పాలన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని, ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ జిల్లా ఇంచార్జ్ కునిగిరి నీలకంఠ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సాకే ఓబులేసు, అమర దేవేంద్ర, ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధా, బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్, పట్టణ, మండలాల అధ్యక్షులు జింక చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, దేవర రామ్మోహన్, ఆకులేటి భాస్కర్, అంజన్ రెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎఫ్‌పై మరో అప్డేట్.. వేతన పరిమితి రూ.15 వేల నుంచి రూ.25 వేలకు




ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితి పెంపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. చాలా రాష్ట్రాలు కార్మికులకు కనీస వేతన పరిమితిని రూ.20 వేల వరకు పెంచాయి. అయితే ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితి నిబంధన వల్ల పీఎఫ్ ప్రయోజనాలకు కొంతమంది ఉద్యోగులు దూరమవుతున్నారు. ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితి గురించి మరోసారి చర్చ జరుగుతోంది. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో కనీస వేతనాలు పెరుగుతున్నాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో రూ.15 వేల నుంచి రూ.20 వేలకు బేసిక్ శాలరీలు ఉన్నాయి. అయితే దేశవ్యాప్తంగా కనీస వేతనాలు పెరుగుతున్నా.. ఈపీఎఫ్‌వో బేసిక్ శాలరీ లిమిట్‌ను పెంచకపోవడంపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు వస్తున్నా.. కేంద్రం అందుకనుణంగా నిర్ణయం తీసుకోవడం లేదు. ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితి గురించి మరోసారి చర్చ జరుగుతోంది. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో కనీస వేతనాలు పెరుగుతున్నాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో రూ.15 వేల నుంచి రూ.20 వేలకు బేసిక్ శాలరీలు ఉన్నాయి. అయితే దేశవ్యాప్తంగా కనీస వేతనాలు పెరుగుతున్నా.. ఈపీఎఫ్‌వో బేసిక్ శాలరీ లిమిట్‌ను పెంచకపోవడంపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఈపీఎఫ్‌వో కనీస వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు వస్తున్నా.. కేంద్రం అందుకనుణంగా నిర్ణయం తీసుకోవడం లేదు.


1 / 5

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం.. నెలకు రూ.15 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా ఈపీఎఫ్‌వో చేరాలి. ఆ పైన జీతం పొందేవారికి ఆప్షనల్ అవకాశం కల్పించారు. యజమాని, ఉద్యోగి పరస్పర అంగీకారంతో పీఎఫ్ పథకంలో చేరవచ్చు. ప్రస్తుతం కనీస వేతాలు పెరుగుతున్న క్రమంలో బేసిక్ శాలరీ లిమిట్‌ను కూడా పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కానీ ఎన్నో ఏళ్ల నుంచి రూ.15 వేలుగానే కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెంచడం లేదు. ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం.. నెలకు రూ.15 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా ఈపీఎఫ్‌వో చేరాలి. ఆ పైన జీతం పొందేవారికి ఆప్షనల్ అవకాశం కల్పించారు. యజమాని, ఉద్యోగి పరస్పర అంగీకారంతో పీఎఫ్ పథకంలో చేరవచ్చు. ప్రస్తుతం కనీస వేతాలు పెరుగుతున్న క్రమంలో బేసిక్ శాలరీ లిమిట్‌ను కూడా పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కానీ ఎన్నో ఏళ్ల నుంచి రూ.15 వేలుగానే కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెంచడం లేదు.

2 / 5

ఈ క్రమంలో రూ.15 వేల నుంచి రూ.20 వేల మధ్య తక్కువ జీతం పొందేవారు పీఎఫ్ సదుపాయానికి దూరం అవుతున్నారు. దీని వల్ల తక్కువ ఆదాయం పొందేవారికి కూడా సామాజిక భద్రత ఉండటం లేదు. దీంతో పీఎఫ్ కనీస వేతన పరిమితిని రూ.25 వేలకు పెంచాలని ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళను కూడా చేశారు. కానీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. ఈ క్రమంలో రూ.15 వేల నుంచి రూ.20 వేల మధ్య తక్కువ జీతం పొందేవారు పీఎఫ్ సదుపాయానికి దూరం అవుతున్నారు.

# ఆ ఏడాది రిటైర్ అయ్యే ప్రైవేట్ ఉద్యోగులకు రూ.10 వేల పెన్షన్ ఎలా వస్తుందంటే



ప్రైవేట్ ఉద్యోగుల పదవీ విరమణ భద్రతకు జూఖీూ జూూ పథకం ఒక చక్కటి పరిష్కారం. కనీసం 10 సంవత్సరాల సర్వీసు, 58 ఏళ్ల వయస్సుతో పూర్తి పెన్షన్ పొందవచ్చు. గరిష్టంగా రూ.15,000 జీతంతో, (పెన్షన్ జీతం ఐ సర్వీసు సంవత్సరాలు) / 70 సూత్రంతో నెలవారీ పెన్షన్ లెక్కిస్తారు. ప్రైవేట్ రంగంలో పనిచేసే లక్షలాది ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతపై అనేక అనుమానాలు ఉంటాయి. ప్రభుత్వ ఉద్యోగుల్లా హామీతో కూడిన పెన్షన్ లేకపోవడం వల్ల ఈ ఆందోళన మరింత పెరుగుతుంది. అయితే జూఖీూ కింద ఉండే ఉద్యోగుల పింఛను పథకం (జూూ) ఈ సమస్యకు ఒక స్థిరమైన పరిష్కారంగా నిలుస్తోంది. జూఖీూ నిర్వహించే జూూ పథకం ద్వారా ఉద్యోగుల జీతం నుండి క్రమం తప్పకుండా జమ అయ్యే మొత్తంలో కొంత భాగం పెన్షన్ ఫండ్‌కు వెళ్తుంది. యజమాని (కంపెనీ) కూడా జమ చేసే వాటాలో ఒక ముఖ్యమైన శాతం జూూకు కేటాయించబడుతుంది. ఈ విధంగా సంవత్సరాల పాటు పోగవుతున్న ఈ నిధి, పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్‌గా ఉద్యోగికి అందుతుంది. అయితే ఈ పింఛను పొందాలంటే కొన్ని ముఖ్యమైన అర్హతలు ఉన్నాయి. ఉద్యోగి కనీసం 10 సంవత్సరాల పెన్షన్‌కు అర్హత గల సర్వీస్ పూర్తి చేయాలి. పూర్తి పెన్షన్ పొందడానికి సాధారణంగా 58 సంవత్సరాల వయస్సు పూర్తి కావాలి. పెన్షన్ లెక్కించడం కూడా చాలా సులభం. జూఖీూ ఒక స్పష్టమైన సూత్రాన్ని నిర్దేశించింది. పెన్షన్ = (పెన్షన్ అర్హత గల జీతం ఐ మొత్తం సర్వీసు సంవత్సరాలు) / 70 ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, పెన్షన్ లెక్కింపులో గరిష్ట జీత పరిమితి నెలకు రూ.15,000గానే పరిగణిస్తారు. మీ అసలు జీతం ఎంత ఎక్కువైనా, లెక్కింపు ఈ పరిమితి ఆధారంగానే జరుగుతుంది. ఉదాహరణకు 2026లో పదవీ విరమణ చేస్తున్న ఒక ఉద్యోగి 50 సంవత్సరాల సేవ పూర్తి చేశాడని అనుకుందాం. అప్పుడు పెన్షన్ లెక్కింపు ఇలా ఉంటుంది.. 15,000 ఐ 50, 70 = 10,714 అంటే అతనికి నెలకు సుమారు రూ.10,714 స్థిరమైన పెన్షన్ లభిస్తుంది. అయితే ముందస్తుగా పెన్షన్ తీసుకుంటే తగ్గింపు ఉంటుంది. ఉదాహరణకు 58 ఏళ్లు పూర్తి కాకముందే 50 ఏళ్లకే పెన్షన్ ప్రారంభిస్తే, ప్రతి సంవత్సరం 4 శాతం చొప్పున పెన్షన్ తగ్గించబడుతుంది. దీని వల్ల మొత్తం నెలవారీ ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఆ ఏడాది రిటైర్ అయ్యే ప్రైవేట్ ఉద్యోగులకు రూ.10 వేల పెన్షన్ ఎలా వస్తుందంటే